జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..

జాతీయ వార్త తెలుగు దినపత్రిక

మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

సోమవారం | 16-6-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 370 పేజీలు: 4 వెల : రూ.7




# ప్రమాదాలకు.. హైవే

* జిల్లా పరిధిలో పైడిభీమవరం నుంచి ఇచ్ఛాపురం వరకు జాతీయ రహదారి
* నిత్యం ఏదోచోట రోడ్డు ప్రమాదాలు
* గాల్లో కలిసిపోతున్న ప్రాణాలు
* అతివేగం, నిర్లక్ష్యం కారణంగా పెరుగుతున్న ప్రమాదాలు
* ఎక్కడికక్కడ పెట్రోలింగ్ వాహనాలు
* హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసినా తగ్గుముఖం పట్టని యాక్సిడెంట్లు
* ఆదివారం ఓ రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

**శ్రీకాకుళం క్రైం, జూన్ 15 (వార్త):** జాతీయ రహదారులు ప్రమాదాలకు కేరాఫ్‌గా మారుతున్నాయి. శ్రీకాకుళం జిల్లా పరిధిలో పైడిభీమవరం నుంచి ఇచ్ఛాపురం వరకూ జాతీయ రహదారి విస్తరించివుంది. నిత్యం వేలాది వాహనాలు రాకపోకలు చేస్తుంటాయి. హైవే కావడంతో వాహనాలు అతివేగంగా వెళుతుంటాయి. జాతీయ



రహదారిపై ఎక్కువగా ప్రమాదాలు జరిగే ప్రాంతాల్లో పోలీసులు స్పీడ్‌బ్రేకర్లు, బారికేడ్లు సైతం ఏర్పాటు చేశారు. జాతీయ రహదారి పొడవునా పెట్రోలింగ్ వాహనాల ద్వారా పోలీసులు గస్తీ కాస్తునే ఉన్నారు. అయినప్పటికీ నిత్యం ఏదోఒకచోట ప్రమాదాలు జరుగుతునే ఉన్నాయి. గమ్యస్థానానికి వేగంగా చేరాలన్న ఆతృత ప్రాణాలను హరించడమేగాకుండా కుటుంబాలను రోడ్డుపాల్జేస్తోంది. శనివారం రాత్రి జరిగిన ఓ రోడ్డు ప్రమాదంలో ఓ హెడ్‌కానిస్టేబుల్‌తో పాటు మరో మహిళ ప్రాణాలు కోల్పోయారు. వివరాల్లోకి వెళితే.. వలేసాగరం వంతెన వద్ద శనివారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇచ్ఛాపురం రూరల్ పోలీస్‌స్టేషన్‌లో హెడ్‌కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న పొట్టి జగదీశ్వరరావు(53), కంచిలి మండలం సాగరనవగాం గ్రామానికి చెందిన మహిళ పట్రాసి సుభద్ర నాయకో(56) మృతిచెందారు. టెక్కలిలోని ఎన్టీఆర్ నగర్‌లో సుభద్రనాయకో నివాసముంటోంది. ఆమె కుమారుడు



రవీంద్రనాయకోతో పాటు మరో కుమారుడు, ఇద్దరు కోడళ్లు, వాళ్ల పిల్లలతో సింహాచలం దేవస్థానానికి దర్శనానికి వెళ్లారు. శనివారం రాత్రి తిరిగొస్తూ జాతీయ రహదారి పక్కనే దిగారు. రోడ్డు దాటుతుండగా అదే సమయంలో ఇచ్ఛాపురం నుంచి విజయనగరంలో శిక్షణ నిమిత్తం ద్విచక్రవాహనంపై వెళ్తున్న హెడ్‌కానిస్టేబుల్ జగదీశ్వరరావు ఆమెను బలంగా ఢీకొట్టాడు. దీంతో వీరిద్దరికీ తీవ్రగాయాలయ్యాయి. వీరిని టెక్కలి జిల్లా ఆసుపత్రిలో చేర్పించి ప్రాథమిక చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం శ్రీకాకుళం తరలించారు. జగదీశ్వరరావు శ్రీకాకుళంలో మృతి చెందగా, సుభద్ర నాయకో విశాఖలో చికిత్స పొందుతూ కన్నుమూసింది. టెక్కలి పోలీసులు కేసు నమోదుచేసి, దర్యాప్తు చేస్తున్నారు.

### కొత్తూరు, పాలకొండ రోడ్డులో రెండు కార్లు ఢీ

కొత్తూరు-పాలకొండ రోడ్డులో ఆదివారం ఉదయం రెండు కార్లు ఢీకొట్టాయి. కారులో ఉన్న వారికి స్వల్పగాయాలయ్యాయి. ఎవరికీ ఎటువంటి ప్రాణనష్టం జరగకపోవడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు. కొత్తూరుకు చెందిన ప్రైవేటు డెంటల్ వైద్యుడు కొత్తూరు నుంచి పాలకొండ వైపు వెళుతుండగా, పాలకొండ నుంచి కొత్తూరు వైపు వస్తున్న కారు ఢీకొన్నాయి. కార్లలో ఉన్న బెలూన్ ఓపెన్ కావడంతో ప్రాణా పాయం నుంచి బయట పడ్డారు. వారు స్థానికంగా ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్నట్లు తెలిసింది. అయితే క్షతగాత్రులు ఎవరూ పోలీసులకు ఫిర్యాదు చేయలేదు. అలాగే కొత్తూరు మండలం గూనభద్ర వద్ద ఆదివారం రాత్రి మెట్టూరు వైపు వెళుతున్న బైక్‌ను వెనుక నుంచి వచ్చిన మరో బైక్ ఢీకొనడంతో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. పెద్దకోట శిమ్మన్న, ఎడ్ల సంజీవ రావుకు తీవ్ర గాయాలయ్యాయి. పెదకోట కృష్ణమూర్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తు న్నట్లు ఎస్ఐ ఎండీఅమీర్ ఆలీ తెలిపారు.

## ముగిసిన ఉపాధ్యాయుల బదిలీ

**శ్రీకాకుళం, జూన్ 15 (వార్త):** సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుల (ఎస్జీటీ) బదిలీ ప్రక్రియ ముగిసింది. ఉమ్మడి జిల్లాకు సంబంధించి గ్రేడ్ -2 హెచ్ఎం, పీఎస్‌హెచ్ఎంలు, పీడీలు, స్కూల్ అసిస్టెంట్లు, ఎస్జీటీలు 6,392 మంది బదిలీలకు దరఖాస్తు చేసుకోగా, 4,156 మందికి బదిలీ అయింది. ఇందులో ఎస్జీటీలు 1,962 మంది, స్కూల్ అసిస్టెంట్లు, గ్రేడ్-2 హెచ్ఎంలు, పీఎస్ హెచ్ఎంలు 2,194 మంది ఉన్నారు. మునసబుపేటలోని గురజాడ ఎడ్యుకేషన్ సొసైటీ ప్రాంగణంలోని కౌన్సెలింగ్ ప్రక్రియ సాగింది. ఎస్జీటీ ఉపాధ్యాయుల బదిలీ ఆర్డర్లు ఆన్‌లైన్‌లో విడుదల చేశారు. బదిలీ అయిన ఎస్జీటీలంతా సోమవారం కొత్త పాఠశాలల్లో విధుల్లో చేరాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. చిన్న చిన్న ఇబ్బందులు ఉన్నప్పటికీ బదిలీ ప్రక్రియ సజావుగా సాగడంతో పలు ఉపాధ్యాయ సంఘాలు జిల్లా విద్యాశాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## టెక్కలిలో రూ.24 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

* గత ప్రభుత్వం హామీలకే పరిమితమైంది
* 67లక్షల మంది తల్లుల ఖాతాలో తల్లివందనం నగదు జమ
* సూపర్‌సిక్స్ అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదే
* రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్న

4లో



## అప్పలరాజు క్షమాపణ చెప్పాలి

* నా అవినీతి నిరూపిస్తే రాజకీయాల నుంచి శాశ్వతంగా తప్పుకుంటా * పలాస ఎమ్మెల్యే శిరీష



3లో

## కూటమి ప్రభుత్వం.. ప్రజలను వెన్నుపోటు పొడిచింది

* మాజీ మంత్రి, వైసీపీ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్
* వెన్నుపోటు పుస్తకావిష్కరణ

2లో



## అహ్మదాబాద్ ప్రమాద బాధితులకు నివాళులు

**ఇచ్ఛాపురం, జూన్ 15 (వార్త):** ఇటీవల అహ్మదాబాద్‌లో చోటు చేసుకున్న ఘోరమైన విమాన ప్రమాదం అనేక మంది ప్రాణాలను బలిగొంది. ఈ విషాద ఘటనలో మృతి చెందిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని, వారి కుటుంబాలకు మానవీయ నివాళులు పట్టణ తెలుగుదేశం పార్టీ నిర్వహించారు. అనంతరం కొవ్వొత్తుల ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో కాళ్ల ధర్మరావు,కాళ్ల దిలీప్, కాళ్ల జై దేవ్, జన్నెల సంతోష్, కోటి,నాగరాజు పాత్రో, సుభాష్ రౌలో, కొండ శంకర్ రెడ్డి, ధర్మరాజు, వైకుంఠ రావు, గౌరీ, శాసన శేఖర్, దట్టి శ్రీను, ధనుంజయ, జానీ, గెదల శేఖర్, నారాయణ బేహారా, ప్రసాద్, లోహిదాస్ తదితరులు పాల్గొన్నారు.




# అపోహలు వీడండి..రక్తదానం చేయండి

**- అఖిలభారత చిరంజీవి యువత వర్కింగ్ ప్రెసిడెంట్ తైక్వాండో శ్రీను**

**- ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా రక్తదానం చేసిన మెగా అభిమానులు**



**శ్రీకాకుళం, జూన్ 15(వార్త):** అపోహలు వీడి రక్తదానం చేసేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని అఖిలభారత చిరంజీవి యువత వర్కింగ్ ప్రెసిడెంట్ తైక్వాండో శ్రీను పిలుపునిచ్చారు. ఆపదలో ఉన్న సాటి వారి ప్రాణాల్ని కాపాడేందుకు రక్తదానం దోహదపడుతుందన్నారు. ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని పురస్కరించుకుని తైక్వాండో శ్రీను ఆధ్వర్యంలో శ్రీకాకుళంలోని న్యూ బ్లడ్ బ్యాంక్‌లో శనివారం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసారు. ఈ శిబిరంలో మెగా అభిమానులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. అఖిల భారత చిరంజీవి యువత వ్యవస్థాపక అధ్యక్షులు రవణ స్వామి నాయుడు, అధ్యక్షులు చింతామణి మహేష్ పిలుపుమేరకు శ్రీకాకుళం న్యూ బ్లడ్ బ్యాంకు మేనేజర్ మణికంఠ ఆద్వర్యంలో సిబ్బంది రక్తాన్ని సేకరించారు. ఈ సందర్భంగా తైక్వాండో శ్రీను మాట్లాడుతూ ప్రతీ ఏడాది వరల్డ్ బ్లడ్ డోనర్ డేను ఒక్కో థీమ్ తో నిర్వహిస్తుంటారు ఈ ఏడాది రక్తమివ్వండి...నమ్మకం ఇవ్వండి అన్న థీమ్ తో దినోత్సవాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. బ్లడ్ డొనేషన్ ద్వారా రక్తాన్ని ఇస్తే తోటివారికి నమ్మకాన్ని ఇచ్చినట్టే... వాళ్ల ప్రాణానికి మన ప్రాణాన్ని అడ్డు వేస్తామన్న భరోసాని నింపినట్టే అన్నదే దాని అర్థమన్నారు. రక్తదానం పట్ల ప్రజలలో అపోహలు ఉన్నాయన్నారు. 18-60 ఏళ్ళ మధ్య వయస్సు గల ఆరోగ్యంగా ఉన్న వారందరూ కూడా రక్తదానం చేయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో మెగాస్టార్ చిరంజీవి, పవర్ స్టార్ పవన్ కళ్యాణలతో పాటు మెగా ఫ్యామిలీ అభిమానులు వైశ్యరాజు మోహన్, మజ్జి గౌతమ్, పుక్కళ్ల నవీన్ కుమార్ , గొర్లె కిరణ్ కుమార్, సంతోష్, జోగిపాటి వంశీ,కెల్ల గిరి, పెయ్యల చంటి , అబ్బాస్, కిరణ్ రెడ్డి, విజయ్, సీర రాజు, గుజ్జల తేజ, పవన పాల్గొన్నారు.

# మడ్డువలస కాలువ పనులకు చర్యలు : ఎన్ఈఆర్



**శ్రీకాకుళం, జూన్ 15(వార్త):** జి.సిగడాం - పొందూరు మండలాల సరిహద్దులోని మడ్డువలస కాలువ పనులు తిరిగి మొదలుపెట్టే ప్రణాళికలు రూపొందిస్తున్నామని ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదుటి ఈశ్వరరావు అన్నారు. ప్రాజెక్టు ఫేస్-2లో సాంకేతిక అంశాలు, బడ్జెట్ లో నిధుల కేటాయింపు సమస్యల వల్ల సగం వరకు నిలిచిపోయిన ఈ ప్రాజెక్టును తిరిగి చురుగ్గా ముందుకు తీసుకెళ్లే దిశగా కృషి చేస్తున్నట్టు చెప్పారు. ఆదివారం ఆయన మధుపాం, బొట్లపేట, వాంగ్రంగి ప్రాంతాల్లో రైతులతో కలిసి కాలువను పరిశీలించారు. మధుపాం పంచాయతీ వద్ద, బొట్లపేట ఆర్ అండ్ బి రోడ్డులో, వాంగ్రంగిలో కల్వర్ట్‌ల నిర్మాణం పూర్తయితే దవలపేట, అబోతులపేట, వాంగ్రంగి గ్రామాల్లో సుమారు 3,000 ఎకరాలకు సాగునీరు అందుతుందని రైతులు, అధికారులు వివరించారు. ఈ అంశాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి, అవసరమైన నిధులు మంజూరు చేయించేలా తన వంతు బాధ్యతను తీసుకుంటానని ఎమ్మెల్యే ఈశ్వరరావు హామీ ఇచ్చారు. రైతుల్లో ఈ పర్యటనతో కొత్త ఆశలు మొలిచినట్లు కనిపిస్తోంది.

## వెన్నుపోటు పుస్తకం ఆవిష్కరణ



**శ్రీకాకుళం, జూన్ 15(వార్త):** శ్రీకాకుళం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కూటమి ప్రభుత్వ పాలకులు ప్రజలకు చేసిన మోసాలపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన వెన్నుపోటు పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా పార్టీ అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో వైఫల్యం చెందిందని... ప్రజలను నిట్ట నిలువుగా మోసగించిందని ఆయన ఆరోపించారు. ఇప్పుడిప్పుడే ప్రజలు కూటమి ప్రభుత్వానికి గెలిపించి మోసపోయామని పశ్చాత్తాప భావనలో ఉన్నారని ఆయన అన్నారు.

కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో ప్రజలను ఎలా మోసగించిందనేది ఈ పుస్తకంలో అక్షరం పోళ్ళు పోకుండా ఉంటుందని కృష్ణ దాస్ స్పష్టం చేశారు. కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ పిరియా విజయ, ఎచ్చెర్ల మాజీ ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్, ఆముదాలవలస నియోజకవర్గ సమన్వయకర్త రవికుమార్, జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మామిడి శ్రీకాంత్, డిసిసిబి మాజీ చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, నరసన్నపేట ఎంపీపీ ఆరంగి మురళీ ధర్, జెడ్పీటీసీ చింతు రామారావు, సుడా మాజీ చైర్మన్ కోరాడ చంద్రభూషణ గుప్తా, పొందర కార్పొరేషన్ మాజీ అధ్యక్షులు రాజాపు అప్పన్న, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గొడవలు, నేరాలకు దూరంగా ఉండాలి

**రౌడీషీటర్లు, నేర చరిత్ర గల వారికి జిల్లా పోలీసుల కౌన్సెలింగ్**

**శ్రీకాకుళం, జూన్ 15(వార్త):** గొడవలు, నేరాలకు దూరంగా ఉండాలి అని,రౌడీషీటర్లు,నేర చరిత్ర గల వారికి జిల్లా పోలీసులు కౌన్సెలింగ్ ఇచ్చారు. శ్రీకాకుళం జిల్లాలో నేర నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్లు పరిధిలో సీఐలు, ఎస్ఐలు రౌడీషీటర్లకు, నేరచరిత్రగలవారికి, పాత నేరస్తులకు,చెడునడవడిక కలిగిన వ్యక్తులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ క్రమంలో శ్రీకాకుళం 2 పట్టణ, ఆమదాలవలస పోలీసు స్టేషన్లు సహా జిల్లాలో ఉన్న పోలీసు స్టేషనులో రౌడీషీటర్లకు ఆయా పోలీసులు కౌన్సెలింగ్ నిర్వహించారు.



ఈ మేరకు పాత నేరస్థులు, రౌడీ,సస్పెక్ట్ షీటర్లకు కౌన్సెలింగ్ చేసి చెడు అలవాట్లకు స్వస్తి చెప్పి సత్ప్రవర్తనతో మెలగాలని, ఎవరైనా దానికి భిన్నంగా వ్యవహరిస్తే ఉపేక్షించిదిలేదని పోలీసులు స్పష్టం చేశారు. ఎక్కడ చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినా చర్యలు తప్పవని పోలీసు అధికారులు హెచ్చరించారు. పోలీసు వారి ఆదేశాలు, సూచనలను పెడచెవిన పెట్టి ప్రజా శాంతికి భంగం కలిగిస్తే రౌడీషీటర్లపై చట్టపరమైన మరింత కేసులు నమోదు చేస్తామని తెలిపారు.ఎవరైనా సత్ప్రవర్తన మార్చుకోకుండా శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు చేస్తామని హెచ్చరించారు. అనుమానితుల కదలికలను పోలీసు శాఖ ఎల్లపుడూ గమనిస్తూ ప్రత్యేక నిఘా ఉంచుతోందని, నేర ప్రవృత్తి విడనాడాలి అని తెలిపారు.



## దేవాంగుల వీధి సమస్యలు పరిష్కరించాలి

**ఇచ్ఛాపురం, జూన్ 15 (వార్త):** మున్సిపాలిటీ పరిధి రత్తకన్న 20 వార్డు దేవంగ వీధి లో రోడ్లు, కాలువలు నిర్మించాలని స్థానికులు కోరారు. ఈ మేరకు ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్యే బెందాలం అశోక్ కి వినతిపత్రం అందజేశారు.విద్యుత్ స్తంభాలు వేయాలని, వినాయక మందిరం నిర్మాణం కోసం స్థలం కేటాయించాలని కోరారు.వీధి లైట్లు లేకపోవడంతో పాములతో, పందుల తో ఇబ్బందులు పడుతున్నామని అన్నారు.స్పందించిన ఎమ్మెల్యే వెంటనే చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్‌కి ఆదేశించారు .ఈ కార్యక్రమంలో సి పి రెడ్డి, పార్వతి, దమయంతి, హరిప్రసాద్ రెడ్డి, గీతాంజలి, రాకేష్, గోపాల్, బుడ్డమ్మ,లక్ష్మి, రఘు రాం, సాయమ్మ, విమల,లలిత తదితరులు పాల్గొన్నారు.

## మంచి మనిషి పల్లా సింహాచలం : శివాజీ



**పలాస, జూన్ 15(వార్త):** రాష్ట్ర టిడిపి అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు తండ్రి పల్లా సింహాచలం మరణించిన విషయం తెలుసుకొని ఆదివారం మాజీ మంత్రి గౌతు శివాజీ వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పల్లా సింహాచలంతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. తనకు నిత్యము చేదుడు వాదుడుగా ఉండేవారని, అలాంటి మంచి మనిషికి తాను ఎప్పుడు కూడా అందుబాటులో ఉంటానని చెప్పారు.

## పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి



**మందస, జూన్ 15(వార్త):** రైతులు పండించే ప్రతీ పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని వంశధార జలసాధన కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. వంశధార జలసాధన కమిటీ ఆధ్వర్యంలో మందస మండలంలోని హరిపురంలో గల మార్పు గ్రంధాలయములో పంచాయతీ సర్పంచులు, ఎంపీటీసీలతో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ వంశధార కాలువలు ఇచ్ఛాపురము వరకు ప్రతీ పంటకు నీరు అందించాలని, రైతులు పండించే ప్రతీ పంటకు గిట్టుబాటు ధర కల్పించాలన్నారు. దీనికై కలసికట్టుగా సాధించుకోవడానికి అలుపెరుగని పోరాటం చేయాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. కార్యక్రమములో సర్పంచులు దుంపల వైకుంఠరావు, సేనాపతి ఉమామహేశ్వరరావు, సర్పంచ్ ప్రతినిధి చింతాడ గణపతి, చింతాడ బాబూజీ, ఎంపీటీసీలు వాయలపల్లి మాధవరావు, కొర్నాని ఆదినారాయణ(వైస్ ఎంపీపీ), జలసాధన కమిటీ అధ్యక్షుడు మన్మధరావు, ఉపాధ్యక్షుడు ధర్మార్పు వెంకట్రావు, కొర్ల హేమారావుచౌదరి, నల్ల హడ్డి, దేవాడ నారాయణరావు, కొమర వాసు, వి.మాధవరావు, కొర్నాన గంగాధర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## బీఎస్ పురంలో ముగిసిన క్రికెట్ పోటీలు

**మందస, జూన్ 15(వార్త):** మందస మండలంలోని బైరిసారంగపురం గ్రామంలో నిర్వహించిన బోయిరమ్మతల్లి క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం తో ముగిసింది. మొత్తం 40 టీంలు బోయిరమ్మతల్లి క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొన్నాయి. ప్రథమ బహుమతిని గురుదాసుపురం టీం, ద్వితీయ బహుమతి బైరిసారంగపురం టీం గెలుచుకున్నాయి. ప్రథమ బహుమతిని రూ.15 వేలు, ట్రోఫీ, ద్వితీయ బహుమతి రూ.10వేలు, ట్రోఫీ విజేతలకు అందజేశారు. ప్రథమ బహుమతిని పితాతొళ్లి సర్పంచ్ చింతాడ సుధారాణి, గణపతి, ద్వితీయ బహుమతి గజ్జి దేశాయ్ స్పాన్సర్ చేశారు. టోర్నమెంట్ విజయవంతం చేయడానికి బైరిసారంగపురం యువత, గ్రామ ప్రజలు సహకరించారని నిర్వాహకులు చెప్పారు.



జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

# నేడు జడ్పీలో ప్రజా ఫిర్యాదుల నమోదు, పరిష్కార వేదిక

**శ్రీకాకుళం, జూన్ 15(వార్త):** ప్రజా ఫిర్యాదుల నమోదు, పరిష్కార వేదిక జిల్లా పరిషత్‌లో సోమవారం నిర్వహించబడుతుందని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఒక ప్రకటనలో ఆదివారం వెల్లడించారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి మీకోసం డాట్ ఏపీ డాట్ జీవో వి డాట్ ఇన్ వెబ్సైట్ లో వారి అర్జీలు నమోదు చేసుకోవచ్చునని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. అర్జీ దారుల అర్జీల నమోదు మరియు నమోదైన అర్జీల గురించి వాటి యొక్క స్థితి దానికి సంబంధించి సమాచారం గూర్చి తెలుసుకోవాలంటే 1100 (డబల్ వన్ డబల్ జీరో)కి నేరుగా కాల్ చేయవచ్చని వివరించారు. అర్జీదారులు గమనించి నేడు నిర్వహించే ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



## ప్రతిభ చూపిన విద్యార్థిని కీర్తనకు సన్మానం

**మందస, జూన్ 15(వార్త):** కొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత ఏడాది 10వ తరగతి చదివిన విద్యార్థిని పైల కీర్తన కొత్తపల్లిలో సన్మానించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పదవ తరగతి, ఇంటర్మీడియట్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు షైనింగ్ స్టార్ అవార్డులు ఇచ్చింది. కొత్తపల్లి ఉన్నత పాఠశాలలో గత ఏడాది 10వ తరగతి చదివిన పైల కీర్తన ఎస్ఎస్సీ-2025 ఫలితాల్లో 590 మార్కులతో సత్తా చాటి, ఈ అవార్డును గెలుచుకుంది. ఈ సందర్భంగా కీర్తనను కొత్తపల్లి ఉన్నత పాఠశాలలో స్థానిక ప్రధానోపాధ్యాయుడు కూన వేణుగోపాల్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా అభినంధించారు. కీర్తనను స్ఫూర్తిగా తీసుకొని, మిగిలిన విద్యార్థులు కూడా ఉన్నత ఫలితాలను సాధించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు యస్.గణేశ్వర రావు, జి.భీమారావు, యం.లక్ష్మణరావు, జి.జానకమ్మ, పి.రాంబాబు, యం.చిత్రసేను, యం.దామోదరం, జి.గోపాలకృష్ణ, బి.రమేష్, విద్యార్థి తండ్రి పైల హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఆదిత్యుని ఆదాయం రూ.8.56లక్షలు

**శ్రీకాకుళం, జూన్ 15(వార్త):** అరసవల్లి సూర్యనారాయణ స్వామి వారికి టికెట్లు రూపేనా రూ.5,24,200లు, పూజలు, విరాళాల రూపంలో రూ.1,08,120లు, ప్రసాదాల రూపంలో రూ.2,04,815లు, షాపు ఆసీలు రూ.19000 ఆదాయం ఆదివారం వచ్చిందని ఆలయ ఈవో ప్రసాద్ తెలిపారు.

## ఆదిత్యుడిని దర్శించుకున్న జడ్జి

**శ్రీకాకుళం, జూన్ 15(వార్త):** ప్రత్యక్షదైవం ఆరోగ్య ప్రదాత అరసవల్లి సూర్యనారాయణ స్వామి వారిని ఆదివారం ఉదయం జస్టిస్ గేదెలా తుషార్ రావు దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకర్ శర్మ, ఆలయ కార్యనిర్వాహనాధికారి ప్రసాద్ ఘనంగా స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు వేద మంత్రాలతో ఆశీర్వదించారు. స్వామి వారి ప్రసాదాలను అందజేశారు.

## ఉపాధి హామీ కార్మికులకు ఊరట!

**శ్రీకాకుళం, జూన్ 15 (వార్త):** జిల్లాలో ఉపాధి హామీ పథకం కింద పనిచేస్తున్న శ్రామికులందరికీ 2025 మే 10వ తేదీ వరకు చెల్లించాల్సిన వేతనాలు పూర్తిగా పంపిణీ చేయబడ్డాయని జిల్లా నీటి యాజమాన్య సంస్థ పథక సంచాలకులు బి .సుధాకర్ రావు తెలిపారు. మిగిలిన వేతనాలు కూడా ప్రభుత్వం నుండి నిధులు విడుదల కాగానే, ఎలాంటి జాప్యం లేకుండా వెంటనే చెల్లిస్తామని స్పష్టం చేశారు. ఈ విషయంలో ఉపాధి శ్రామికులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వేతనాల చెల్లింపు ప్రక్రియను వేగవంతం చేశామని ఆదివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన హామీ ఇచ్చారు.

## నకిలీ పెయింట్ల కేసులో ఒకరికి జైలు శిక్ష

**ఇచ్ఛాపురం, జూన్ 15 (వార్త):** టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో 2017 లో నమోదైన చీటింగ్ కేసులో కాళ్ల శ్రీనివాసరావు అనే వర్తకుడికి జైలు శిక్ష విధిస్తూ జూనియర్ సివిల్ జడ్జి పరేశ్ కుమార్ తీర్పు నిచినట్లు ఎస్ ఐ ఎం ముకుంద రావు చెప్పారు. ఏషియన్ పెయింట్స్ కంపెనీకి చెందిన పెయింటింగ్ డబ్బాలను నకిలీవి తయారుచేసి అమ్ముతూ పట్టుబడిన కేసులో ఇచ్చిన తీర్పులో రెండున్నర సంవత్సరాల జైలు శిక్ష, లక్ష రూపాయలు జరిమానా విధించినట్లు చెప్పారు.

## మండల నూతన కార్యవర్గానికి సన్మానం

**ఇచ్ఛాపురం, జూన్ 15 (వార్త):** మండలం తెలుగు దేశం పార్టీ కార్యవర్గం అభినందనలు సభ కార్యక్రమం నిర్వాహకులు కీర్తీ పురం పంచాయితీ గ్రామ టీడీపీ కమిటి అద్యక్షులు గిన్ని బాలరాజు అధ్యక్షత న జరిగింది.,సభ్యులు అందరు కలిసి మండల పార్టీ అధ్యక్షుడు లోపింటి పద్మనాభం, ప్రధాన కార్యదర్శి దక్కత కామేశ్వర రావు, కమిటి సభ్యులు అందరు కి సన్మానం చేశారు. కార్యక్రమ లో ఉపాధ్యకులు పెదిన దుర్యోధన రెడ్డి, కార్యనిర్వాహక కార్యదర్శి లు కరగాని కృష్ణ, కేత్రవాసి బెహరా, దున్న కుర్మా రావు, కార్య దర్శి మెరుగు నారాయణ రెడ్డి, ఉగ్రపల్లి సత్యన్నారాయణ, ఆశి రామకృష్ణ, కోశాధి కారి ఆశి మాధవరావు రెడ్డి, సభ్యులు బదకలగణపతి .పార్టీ ముఖ్యులు నాయకులు దక్కత డిల్లీరావు , మెరుగు సూర్యనారాయణ రెడ్డి, ఎస్ సహదేవ్, పి.బాబ్జీరావు, దుపాన సూర్యనారాయణ రెడ్డి, కాళ్ల గోపాలరావు, ప్రకాష్ చంద్ర నాయిక్,పి. డి.రామారావు, పి.పరసరాం, రంగాల ధర్మారావు, ఇసురుసారథి, దున్న లోకేష్, ఉగ్రపల్లి శంకర నారాయణ, శివంగి గణపతి, బి.మోహనరావు, సారథి, దుక్కదామోదర రెడ్డి, ఆర్.శ్రీను, రామకృష్ణ, ఎం.బాబురావు, డి.శ్రీను, పంచనబెహారా, వలపల నరహరి, లెంక మురళి, బారిక బెహర, నాగేశ్వరరావు, గ్రామం పెద్దలు మహిళలు యువత తదితరులు పాల్గొన్నారు.



# దేశ అభివృద్ధే మోదీ ధ్యేయం : బీజేపీ నేతలు

**టెక్కలి, జూన్ 15 (వార్త):** టెక్కలి బిజెపి మండల అధ్యక్షులు రాంజీ, ప్రధాన కార్యదర్శి రాజారావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య వక్తలుగా టెక్కలి నియోజకవర్గం కన్వీనర్ అట్టాడ రవిబాబ్జి, పూర్వ అధ్యక్షులు బిర్లంగి ఉమామహేశ్వర రావు, ఈ కార్యక్రమ ఇంచార్జి, యువ మోర్చా శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు బూరె నరేంద్ర చక్రవర్తి విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశ అభివృద్ధికి మోదీ ప్రభుత్వం అంకితభావంతో పనిచేస్తుందన్నారు. అనంతరం వికసిత భారత్ సంకల్పం 2047 ప్రతిజ్ఞ ప్రజలతో చేయించి మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో టెక్కలి నియోజకవర్గం కో కన్వీనర్ లక్ష్మీనారాయణ, ఎస్టి మోర్చా జిల్లా అధ్యక్షుడు జన్నీ పరమేష్, జిల్లా స్వచ్ఛభారత్ కన్వీనర్ లింగరాజు,




మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు, మండల ఉపాధ్యక్షులు ఉమాబాబు, రామ్మోహన్, మహిళా నాయకులు రాదా మరియు స్త్రీ మార్తమూర్తులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# శక్తి యాప్‌పై విస్తృత అవగాహన




**శ్రీకాకుళం, జూన్ 15 (వార్త):** రాష్ట్ర ప్రభుత్వం మహిళలు భద్రత రక్షణ కొరకు అందుబాటులోకి తీసుకువచ్చిన శక్తి యాప్ ఉపయోగం, సేవలు, నిక్షిప్తం, రిజిస్ట్రేషన్ గురించి జిల్లాలో మహిళలు, విద్యార్థులకు విస్తృత స్థాయిలో శక్తి బృందాలు శక్తి యాప్ యొక్క ఆవశ్యకత ప్రాధాన్యత శక్తి యాప్ ద్వారా అందించే సేవలు ఇతర ఇతర వివరాలు గురించి విస్తృతస్థాయిలో అవగాహన కల్పించారు.జిల్లా ఎస్పీ శ్రీ కెవి మహేశ్వర రెడ్డి ఐపీఎస్ గారు ఆదేశాల మేరకు ఆదివారం శ్రీకాకుళం , టెక్కలి మరియు కాశీబుగ్గ పోలీసు సబ్ డివిజన్ పరిధిలో శక్తి టీమ్ సిబ్బంది శక్తి యాప్ తో మహిళలు, విద్యార్థులు కు రక్షణ భద్రత ఉంటుందని కావున ప్రతి ఒక్క మహిళ శక్తి యాప్ ఫోన్లో నిక్షిప్తం చేసుకుని రిజిస్ట్రేషన్ కావాలని శక్తి బృందాలు మహిళలు తెలియజేశారు. ఈ సందర్భంగా శక్తి యాప్ టీమ్ సిబ్బంది మాట్లాడుతూ శక్తి యాప్ యొక్క ప్రయోజనాలు సేవలు వివరించి మహిళలు అత్యవసర పరిస్థితుల్లో పోలీస్ స్టేషన్ కు వెళ్లాల్సిన అవసరం లేకుండా శక్తి అప్ ద్వారా 100,112 మరియు %ూూ% బటన్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చు అని ,మహిళలకు ఆపద సమయంలో అత్యవసర సాయం అందించేందుకు శక్తి యాప్ ఒక అయధం గా పనిచేస్తుంది అన్నారు. కావున ప్రతి ఒక్క మహిళ విద్యార్థులు ఈ యొక్క ఫోన్లో డౌన్లోడ్, రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు.

# మాజీ మంత్రి అప్పలరాజు క్షమాపణ చెప్పాలి : శిరీష

**పలాస, జూన్ 15(వార్త):** మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు క్షమాపణ చెప్పాలని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష తీవ్రంగా స్పందించారు. ఈ మేరకు ఆదివారం సాయంత్రం పలాస లోని తన కార్యాలయంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలో పలాస నియోజకవర్గంలో ఎన్నికల్లో ఇచ్చిన హామీలను 70 శాతం పూర్తి చేసాను అంటూ శ్వేతపత్రం విడుదల చేయాలని మాజీ మంత్రి అప్పలరాజు పదిసార్లు చల్లిన బురదను కడుక్కోనవసరం లేదు. మాజీ మంత్రి అప్పలరాజు తిన్నది అరక్క పనిలేక వాగుతున్నాడు ఆవాగుడును పలాస ప్రజలు గ్రహించాలి గత ఐదేళ్లు అప్పలరాజు పలాస లో ఏమిచేసారు? మాట్లాడితే చంద్రబాబు నాయుడు ని లోకేష్ ని పవన్ కళ్యాణ్ ని తిట్టడం తప్ప నువ్వు చేసిన అభివృద్ధి ఏది అని ప్రశ్నించారు కిడ్నీ ఆసుపత్రి అని చెప్పి ఒక్క బిల్డింగ్ కట్టించావ్ తప్ప ఏదినీ అభివృద్ధి చూపించు పలాస నియోజకవర్గంలో రూ. 518 కోట్లు నిధులతో పనులు ప్రారంభించాం తెలిపారు. తెల్ల రేషన్ కార్డుతో రేషన్ తీసుకున్న మాజీ మంత్రి అప్పలరాజుకు వందల కోట్లు ఎలా వచ్చాయని ఆమె ప్రశ్నించారు. నేను చేసిన ఒక అవినీతి ఆధారాలతో మాజీ మంత్రి అప్పలరాజు నిరూపిస్తే? గౌతు కుటుంబం శాశ్వతంగా రాజకీయాల నుంచి తప్పుకుంటాం. నువ్వు చేసిన అవినీతి అక్రమాలు ఆధారాలతో నిరూపించాను, నువ్వు నిరూపించలేకపోతే గుండు కొట్టించుకుని నా ఇంటి ముందు చెప్పుతో కొట్టుకొని క్షమాపణ అడుగు అని మాజీ మంత్రి అప్పలరాజుపై ఎమ్మెల్యే తీవ్ర వ్యాఖ్యలు చేశారు. మూడు తరాలుగా పన్నెండు సార్లు మాకుప్రజలు అవకాశం ఇచ్చారు. విజనరీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాకు ఎమ్మెల్యే గా ఒక అవకాశం ఇచ్చారు. పలాస నియోజకవర్గం



ప్రజలు రుణం తీర్చొకొనేందుకు అవకాశం వచ్చింది తప్పనిసరిగా తీర్చుకుంటాను అన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పీరికట్ల విఠల్ పాల్గొన్నారు.

# వయోవృద్ధులను గౌరవించాలి: జడ్జి మాధురి



**పలాస, జూన్ 15(వార్త):** వయోవృద్ధులను గౌరవించాలని పలాస మండలం న్యాయ సంఘం, జూనియర్ సివిల్ జడ్జ్ యు మాధురి అన్నారు. ఆదివారం శ్రీ లలితా చారిటబుల్ ట్రస్ట్ కోసంగి పురం నందు వయో వృద్ధులు, మానసిక రోగులతో ప్రత్యేక న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వయోధికులను వయోవృద్ధులను లేదా తల్లిదండ్రులను పెద్దవారిని మర్యాదగా చూడాలనేదే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని జడ్జి మాధురి తెలిపారు. ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు చిన్ని కృష్ణ చేస్తున్న సేవలను ప్రత్యేకంగా అభినందించారు. సత్యసాయి సంఘం తరపున సేవలు అందిస్తున్న డాక్టర్ వారధిని కూడా అభినందించారు. ఈ సందర్భంగా శ్రీ లలితా చారిటబుల్ ట్రస్ట్ లో ఆధార్ కార్డు లేని ప్రతి సభ్యులకు తమ సంస్థ ద్వారా ఆధార్ కార్డు అందజేయడం జరుగుతుందని న్యాయమూర్తి తెలియజేశారు. మానసిక వికలాంగులకు బిస్కెట్లు పంపిణీ చేశారు. పలాస బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు బి కేర్ పట్నాయక్ మాట్లాడుతూ మనల్ని కని పెంచి పోషించి పెద్దవారిని చేసిన తల్లిదండ్రులను మరవకూడదని, దురదృష్టం ఇప్పుడు అదే జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు మన్మధ రావు గారి ఆధ్వర్యంలో మాజీ సైనికులు కూడా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏజీపీ పిండి వెంకట్రావు, బార్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ జి ఎం ఎస్ అనిల్ రాజు, న్యాయవాదులు కే లోకేష్, కే దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## క్రీడలతో మానసిక ఉల్లాసం

**పలాస, జూన్ 15(వార్త):** క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు చిన బాడాంలో ఆదివారం జరిగిన క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ పోటీల విజేతలకు ఆమె బహుమతులు అందజే శారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ చదువుతో పాటు క్రీడలలో రాణించి ఈ ప్రాంతా నికి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలన్నారు. ఈ పోటీలలో విన్నెర్స్ టీమ్ కు 70వేలు, రన్నర్స్ టీమ్ కు 40 వేలు రూపాయలు ప్రైజ్ మని అందించారు. కార్యక్రమంలోటి డి పి నాయకులు వజ్జ బాబూరావు, బడ్డ నాగరాజు, లోడగల కామేశ్వరరావు, గాలి కృష్ణారావు, గురిటీ సూర్యానాయణ, కోరికాన శంకర్, యవ్వారి మోహనరావు, ఎం నరేంద్ర, రవిశంకర్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.



# టెక్కలిలో రూ.24 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**టెక్కలి, జూన్ 15(వార్త):** టెక్కలి నియోజకవర్గం రావివలస పంచాయితీ పరిధిలో పంచాయతీ రాజ్ శాఖ నిధుతో రూ.11.28 కోట్లతో అభివృద్ధి పనులకు గౌరవ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం అయిదేళ్లూ పల్లెల అభివృద్ధిని పూర్తిగా వదిలేసిందని , కనీస మౌళిక సదుపాయాలు కల్పించకపోవడంతో ప్రజలు కష్టాలు పడ్డారని విమర్శించారు.



గ్రామాలు అభివృద్ధి దిశగా నడిపేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.

**రావివసల పరిధిలో**

**అభివృద్ధి పనులకు శ్రీకారం**

రావివలస గ్రామ ప్రధాన వీధిలో రూ.80 లక్షలు, దామో దరపురంలో రూ.90 లక్షలు, చిన్న నారాయణపురంలో రూ.60 లక్షలతో సీసీ రహదా రులు, కాలువలు నిర్మాణ పనులు చేపట్టేందుకు శంకుస్థాపన చేశారు. అదేవిధంగా పాత కాలనీలో రూ.51 లక్షలు, కొత్త కాలనీలో రూ. 60 లక్షలతో కాలువల ఏర్పాటు శంకుస్థాపన చేశారు. నౌపడ రహ దారి నుంచి చిన్ననారాయణ పురం గ్రామానికి ఇరు వైపులా రక్షణ గోడల నిర్మాణం కోసం రూ.1.50 కోట్లతో సీసీ రోడ్డు, రూ.50 లక్షలతో కల్వర్టు నిర్మాణ పనులు శంకు స్థాపన చేశారు. చిన్ననారాయణపురం ఎస్సీ కాలనీలో రూ.50 లక్షలతో రహదారి, రూ.30 లక్షలతో శ్మశాన వాటికకు మార్గం, రావివలస, దామోదరపురం, చిన్ననారా యణపురం గ్రామాల్లో శ్మశానవాటికల అభి వృద్ధికి రూ.75 లక్షలు, రావివలస నుంచి ఎండలమల్లి కార్జున స్వామి దేవస్థానానికి రూ.3 కోట్లతో రహదారి కొత్తకాలనీలో అంగన్వాడీ కేంద్రం నిర్మాణానికి రూ.12 లక్షలు, డ్వాక్రా భవనం నిర్మా ణానికి రూ.30 లక్షలతో నిర్మాణం చేపట్టనున్న పనులకు శంకుస్థాపన చేశారు. ఇంటిం టికీ కుళాయిల ద్వారా



నీరందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోనున్నారు.

**గత ప్రభుత్వం హామీలకే పరిమితమైంది**

గత వైసీపీ ప్రభుత్వం హామీలకే పరిమితమైందని విమర్శించారు.రాష్ట్రంలో తల్లికి వందనం పథకం అమలు చేశాం. తల్లుల ఖాతాలో నగదు జమ చేశామని చెప్పారు. రాష్ట్రంలో 67 లక్షల మంది లబ్ధిదారులకు ఖాతాలో నగదు జమ చేశామని చెప్పారు. తల్లికి వందనం అమలు కూటమి ప్రభుత్వం ఘనత అన్నారు. సూపర్ సిక్స్ హామీల్లో ఇప్పటికే పింఛన్ల పెంపు, అన్న క్యాంటీన్, మెగా డీఎస్సీ, దీపం-2 పథకాలు అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వాదన్నారు. చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా పాఠశాలలు తెరిచిన రోజే, పిల్లలకు కొత్త పుస్తకాలు, యూనిఫారం, బెల్ట్, బూట్లు, సాక్సులు పిల్లలకు అందజేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్వప్నల్ దినకర్ పుండ్కర్, ఆర్డీవో కృష్ణ మూర్తి, తెదేపా ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉన్నతస్థాయిలో నిలవండి

**-బొల్లినేని పారా మెడికల్ విద్యార్థులకు**

**జెమ్స్ చీఫ్ మెంటార్ భాస్కరరావు ఉద్బోధ**

**-ఘనంగా గ్రాడ్యుయేషన్ డే**

**-విద్యార్థులకు పట్టాలు, సర్టిఫికెట్స్,**

**మెడల్స్ ప్రదానం**

**శ్రీకాకుళం, జూన్ 15(వార్త):** జీవితంలో ఉన్నతస్థాయిలో నిలిచి, అభ్యసించిన విద్యకు సార్ధకత చేకూర్చాలని పారామెడికల్ విద్యార్థులకు జెమ్స్ చీఫ్ మెంటార్ బొల్లినేని భాస్కరరావు ఉద్బోధించారు. ఆదివారం జెమ్స్ ఆడిటోరియంలో బొల్లినేని మెడ్స్కిల్స్ బీఎస్సీ పారా మెడికల్ విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే (జెనిత్స్ 2020) ఘనంగా జరిగింది. తొలుత ఈ కార్యక్రమానికి అతిథులతో కలిసి బొల్లినేని భాస్కరరావు జ్యోతి ప్రజ్వలన గావించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నైపుణ్యంతో రాణిస్తేనే ఉద్యోగంలో రాణించవచ్చున్నారు. ప్రపంచవ్యాప్తంగా వైద్య రంగంలో అపారమైన అవకాశాలు ఉన్నాయని, వాటిని అందిపుచ్చుకోవాలని సూచించారు. విద్యార్థులందరూ ఏడాదిలోగానూ రూ.లక్ష ప్యాకేజీ అందుకునే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులపై ఆధారపడకుండా సొంతకాళ్లపైనే నిలబడి, ఉన్నత విద్యాభ్యాసం కొనసాగించాలని సూచించారు. ఏఐ టెక్నాలజీ సహాయంతో ఔట్‌రీచ్ క్లినిక్ సొంతంగానే పారా మెడికల్ విద్యార్థులు నిర్వహించుకోవచ్చని తెలిపారు. ఈ పదేళ్లలో పది వేల మంది విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన బొల్లినేని మెడ్స్కిల్స్, రానున్న పదేళ్లలో పది లక్షల మందికి శిక్షణ ఇచ్చేలా ఎదగాలని అభిలషించారు. బీవీఆర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మేనేజింగ్ డైరెక్టర్ బొల్లినేని శీనయ్య మాట్లాడుతూ జీవితంలో ప్రతి ఒక్కరికీ అవకాశం వస్తుందని, దానిని అందిపుచ్చుకునే వారే ఉన్నతస్థాయికి ఎదుగుతారని, అందుకు భాస్కరరావు ప్రత్యక్ష ఉదాహరణ అన్నారు. అతి సామాన్య కుటుంబం నుంచి వచ్చిన ఆయన, ఈ స్థితి చేరుకుకోవడానికి ఆయన పడిన శ్రమే కారణమన్నారు. ఇప్పటికీ రోజూ 10 నుంచి 16 గంటల పాటు పనిచేస్తుంటాడని కొనియాడారు. తల్లిదండ్రుల తమపై పెట్టుకున్న ఆశలను పిల్లలు వమ్ము చేయరాదని సూచించారు. జెమ్స్ అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ కె.సుధీర్ మాట్లాడుతూ నిబద్ధత, కఠిన శ్రమ, జట్టుతో కలిసి పనిచేయడం అలవర్చుకున్న వారే జీవితంలో ఉన్నతస్థాయికి చేరుకుంటారన్నారు. వైద్య రంగంలో పారామెడికల్ టెక్నీషియన్స్ కీలక పాత్ర పోషిస్తారన్నారు. జెమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ ఆర్.అశోక్‌రెడ్డి తల్లిదండ్రులు గర్వపడే స్థాయికి పిల్లలు చేరుకోవాలని ఆకాంక్షించారు. కఠిన శ్రమకు మించినది ఏదీ లేదని, అది అలవర్చుకుంటే ఖచ్చితంగా ఉన్నతంగా స్థిరపడతారని సూచించారు. జెమ్స్ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మీలలిత మాట్లాడుతూ అంకితభావంతో పనిచేస్తేనే ఉద్యోగాల్లో



ఉన్నతస్థాయికి చేరుకోవచ్చున్నారు. ఆ స్థాయికి తమ విద్యార్థులందరూ చేరుకోవాలని ఆకాంక్షించారు. బొల్లినేని మెడ్స్కిల్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సీహెచ్ నాగేశ్వరరావు మాట్లాడుతూ తమ విద్యార్థులకు విదేశాల్లో ఉద్యోగాల కల్పనే తమ ధ్యేయమన్నారు. ఆ దిశగా కృషి చేస్తున్నామన్నారు. తమ నైపుణ్యాభివృద్ధి కేంద్రం ద్వారా ఇప్పటివరకు పదివేల మందికి ఉచితంగా శిక్షణ ఇచ్చి, ఉద్యోగాలు కల్పించామన్నారు. రానున్న పదేళ్లలో 30వేల మందిని తీర్చిదిద్దడమే ధ్యేయంగా పని చేస్తామన్నారు. బొల్లినేని మెడ్స్కిల్స్ అకడమిక్ డైరెక్టర్ లక్ష్మీపద్మజ మాట్లాడుతూ ఈ పదేళ్లలో తమకు యాజమాన్యం అందించిన సహకారం మరువలేనిదన్నారు. అనంతరం ఆమె సంస్థ వార్షిక ప్రగతి నివేదికను చదివి, వినిపించారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ, కళాశాల స్థాయిలో ర్యాంకులు సాధించిన విద్యార్థులకు అతిథులందరూ కలిసి బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం అతిథులను ఘనంగా సన్మానించారు. బొల్లినేని ఆపరేషన్స్ హెడ్ డాక్టర్ ప్రియాపాల్ వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది. కార్యక్రమంలో జెమ్స్ సీఈవో ఆద్విక్, సీఏవో ఎస్.రామ్మోహన్, జెమ్స్ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ పద్మావతి, ఫిజియోథెరపీ కళాశాల ప్రిన్సిపాల్ రాహుల్, బొల్లినేని మెడ్స్కిల్స్ అధ్యాపక, అధ్యాకేతర సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546